సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 21, నవంబర్ 2023 పేజీలు - 8

### కేటీఆర్ రోడ్ "షో" రోజే బీఆర్ఎస్

## ఎంపిపి నిర్మాల వెంకటస్వామి కాంగ్రెస్‌లో చేరిక



భువనగిరి, మేజర్‌న్యూస్ : సోమవారం మంత్రి కేటిఆర్ వలిగొండ రోడ్ షో సందర్భంగా భువనగిరి ఎంపిపి నిర్మాల వెంకట స్వామి, బీఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు గడ్డం బాల్‌రెడ్డి, బీబీనగర్ మాజీ ఎంపిపిలు ఈసారపు అచ్చయ్య గౌడ్, కాటేపల్లి గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

# మాట ఇస్తున్న ఇంకా నల్లగొండ నా దత్తతలోనే ఉంది

- జరిగే మంచి అభివృద్ధిని జార విడువద్దు
- ధరణి తీసివేస్తే దళారుల రాజ్యమే
- పార్టీల చరిత్ర పై చర్చించి
- జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలి
- నకిరేకల్, నల్గొండ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ వెల్లడి

**నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో**

ప్రజలను ఆగం చేసేందుకే కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలతో ఎన్నికల్లో ముందుకు వస్తున్నారని జాగ్రత్తగా ఆలోచించి ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేరొన్నారు. సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోనినకిరేకల్, నల్గొండ నియోజకవర్గం కేంద్రాలలో నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం ప్రసంగించారు. బిఆర్ఎస్ తెలంగాణను సాధించి హక్కుల కోసం పోరాటం చేసిందన్నారు. నల్లగొండ పట్టణ అభివృద్ధికి 1400 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా పట్టణంలో ఐటి టవర్ ఏర్పాటు చేయడంతో ఇక్కడి నిరోద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఉమ్మడి నల్గొండకు గతంలో ఒక్క మెడికల్ కాలేజీ లేదని ప్రస్తుతం 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అదే విధంగా బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి అయ్యిందని, ఉదయ సముద్రం నేడు ఎట్లా ఉందో మీ అందరికీ తెలుసని అన్నారు. అడ్డం పొడుగు మాట్లాడడం కాదు, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి తీసివేస్తామని, 3 గంటల విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నిరు.

మిగతా 2లో






### నువ్వా నేనా అన్నట్లుగా

## బిఎస్పీ, కాంగ్రెస్ అభ్యర్థులు

**నువ్వా నేనా అన్నట్లుగా బిఎస్పీ, కాంగ్రెస్ అభ్యర్థులు**

**ప్రజల మద్దతుతో దూసుకుపోతున్న జానన్న**

**నేను సైతం అంటున్న దామన్న**

**అయోమయంలో భారాస, భాజపా అభ్యర్థులు**





**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

సూర్యాపేటలో శాసనసభ ఎన్నికల పర్వం రసవత్తరంగా సాగుతుంది. రాజకీయ పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు విమర్శకు ప్రతి విమర్శలు చేయడం సర్వసాధారణం. కానీ అందుకు విరుద్ధంగా ప్రత్యర్థి ప్రధానంగా అభ్యర్థిగా నిలుస్తాడు అనుకున్న వ్యక్తులపై దాడులకు సైతం ఆరంభమైంది. తాజాగా రెండు రోజుల క్రితం బిఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై దాడి చేసిన విషయం దాడికి పాల్పడిన వ్యక్తులు భారాస, కాంగ్రెస్ అభ్యర్థులు అంటగాగిన చిత్రాలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఒక వ్యక్తితో వ్యక్తిగత ఇబ్బందులు ఉంటే ఆయా సమస్య పరిష్కారానికి పది మార్గాలు ఉన్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ఎన్నికల బరిలో నిలిచి దూసుకుపోతున్న వ్యక్తులపై దాడికి పాల్పడిన తీరు రాజకీయ కోణంలో పరిశీలించక తప్పదేమో అన్న చర్చ జోరుగా సాగుతోంది. ఘర్షణ కొద్ది రోజులుగా సూర్యాపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలో సాగుతున్న ప్రచార పర్వంలో బీఎస్పీ అభ్యర్థి జానయ్య యాదవ్ తనదైన మార్కులు వేసుకుంటూ చైర్ పీపుల్ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. ఇది గిట్టని ప్రతి రాజకీయ పార్టీలు ఈ దాడికి పాల్పడిన ఆయన అనుమానాలు రాజకీయ వర్గాల నుంచి వెలువెత్తుతున్నాయి. భోజన బిడ్డగా వెనుకబడిన వర్గాలకు చెందిన జానయ్యకు పెద్ద ఎత్తున లభిస్తున్న మద్దతు కోణంలోనే అత్యాయత్నం దాడి కుట్ర జరిగిందా లేక అనుకోని సంఘటన అనేది పోలీసులు తేల్చాల్సిన అవసరం ఉంది. నిన్న మొన్నటి వరకు అధికార బారాసాలో ఉన్న జానయ్య మంత్రి జగదీశ్ రెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధిస్తూ బయటకు వచ్చి బరిలో నుంచి నేను సైతం పోటీలో

మిగతా 2లో

## గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య ప్రచారం



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య ప్రచారం చేశారు. మునగాల మండలంలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, గణపవరం, ముకుందాపురం, ఆకుపాముల, కోదండ రామాపురం, నరసింహాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు :** ఎమ్మెల్యే సమక్షంలో పట్టణానికి చందిన పలువురు నాయ కులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ తెప్పని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ జమ్ముల లావణ్య ప్రసాద్, మునగ నరేష్ బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు.

## జన సంద్రంగా మారిన మిర్యాలగూడ





మిర్యాలగూడ, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా కేటిఆర్ రోడ్ షో సందర్భంగా జరిగిన భారీ జన సమీకరణలో మిర్యాలగూడ పట్టణం జనసంద్రంగా మారింది. ఎన్నికల ప్రచారానికి గతంలో నామినేషన్‌కి ముందే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినప్పటికి కాంగ్రెస్ కమ్యూనిస్టుల పొత్తు నేపథ్యంలో టికెట్ సిపిఎం కు వస్తుందరి ఆశించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఆశావాహుడైన భక్లు లక్ష్మారెడ్డి నామినేషన్ వేసే క్రమంలో భారీ జన సమీకరణ చేయడంతో కాంగ్రెస్ కమ్యూనిస్టుల పొత్తు వైఫల్యం కారణంగా భక్తుల లక్ష్మారెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న నలమోతు భాస్కరరావు మరో భారీ జన సమీకరణ చేయడం కోసం ఏర్పాటు చేసిన కేటిఆర్ రోడ్ షోతో మిర్యాలగూడ పట్టణం భారీ జన సమీకరణతో నండి పోయింది. రోడ్ షో కు వచ్చిన కేటీఆర్ మాట్లాడుతూ ఎకరా రైతు 10హెచ్పి మోటారు వాడే వారెవరైనా ఉన్నారా కనీస అవగాహన లేకుండా టిపిసిసి అధ్యక్షుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడే కాంగ్రెస్ నాయకులు

మిగతా 2లో

# డిండిలో బాలునాయక్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



డిండి, మేజర్‌న్యూస్ ; రాబోయె అసెంబ్లి ఎన్నిల్లో సిపిఐ బలపర్చిన దేవరకొండ కాంగ్రేస్ అభ్యర్ధి నేనావత్ బాలునాయక్ గెలుపు కోసం సోమవారం డిండి మండల కేంద్రంలో, మండల పరదిలోని వివిద గ్రామాల్లో ఆ పార్టి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు, కాంగ్రేస్ పార్టికి ఆవకావం ఇవ్వండి ఆరు పథకాలను అమలుచేసి చూపిస్తుందని , ముఖ్యంగా మహిళలకు నేలకు 250 రు॥లతో పాటు రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా ఉచితంగా బస్ సౌకర్యం వుందని , గ్యాస్ సిలిండర్ 500 రు॥లకే ఇస్తారని అన్నారు. ఇంకా అనేక పథకాలు వున్నాయని ఆలోచించి చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రేస్‌ను బాలునాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెఖ్యా నాయక్, లక్పతి నాయక్, గడ్డమీది సాయి, వెంకటేశ్, సాలయ్య, లక్ష్మన్, దినేష్, వెంకటేశ్ నాయక్, తదితరులున్నారు.

# దొరలకు రాజకీయ సమాధి కడతాం



చివ్వెంల, మేజర్‌న్యూస్ః దొరలకు రాజకీయ సమాధి కడతామని యాదవ సంఘం విద్యావంతుల వేదిక లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుంకర బోయిన రాజు, బివస్పి జిల్లా నాయకులు దేశబోయిన సురేష్ అన్నారు. సోమవారం చివ్వెంల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్‌పి పార్టీ మండల కమిటి ఆద్వర్యంలో మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆదివారం ఆత్మకూరు(ఎస్), మండలం గట్టికల్లు గ్రామంలో బివస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు. బహుజన రాజ్యం ఏర్పాటు కోసం బీసీ బిడ్డ పోరాడుతుంటే ప్రజలలో బీఎస్పీ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల రాధ్యాధికారం కోసం పోరాడుతుంటే, దొరలు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని బహుజనులపై దాడి చేస్తే మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఓటు ద్వారా దొరలకు బుద్ధి చెప్పడానికి బహుజనులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి వట్టి జానయ్య యాదవ్ ను ప్రజలు గెలిపించి దొరలను సూర్యాపేట నుంచి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు సైదులు, ప్రవీణ్, సాయి, జానయ్య, కిరణ్, సారయ్య, నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇస్తున్న ఇంకా నల్లగొండ నా దత్తతలోనే ఉంది

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసి వేసి భూమాత తెస్తామని అది భూమేతగా మారుతుందన్నారు. రైతుబందు ఎకరాకు 16000 ఇస్తామని, 24 గంటల విద్యుత్ ఉండాలంటే బిఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డిని గెలిపించాలన్నారు. రైతు బంధు ఏకాన లంచం లేకుండా బ్యాంకుల్లో డబ్బులు పడుతున్నాయన్నారు. ధరణి ద్వారా రిజిస్ట్రేషన్‌లు త్వరతిగతిన అవుతున్నాయని, ధర ణి తీసి వేస్తే పట్టా కావాలంటే ఏడాది రెండేండ్లు పడ్తదన్నారు. గతంలో నల్గొండ జిల్లాలో ముషంపల్లి గ్రామానికి చెందిన బోర్ల రాంరెడ్డి అనే రైతు 54 బోర్లు వేసినా బోర్లు ఒక్కటి కూడా పడలేదన్నారు. నేడు ఎక్కడ చూసినా నల్గొండ జిల్లాలో యాసంగి పంటకు నీళ్లు కనిపిస్తున్నాయన్నారు. ఐదు గంటల విద్యుత్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా? 24 గంటల విద్యుత్ ఇచ్చే బిఆర్‌ఎస్ కావాలా? ప్రజలు ఆలోచించి ఓటు వేస్తే మీ తల రాతలు మారుస్తుందన్నారు. 1. రూపాయకు నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికి మంచినీరు అందిస్తున్నామని అదే విధంగా ఇళ్లు లేని ప్రజలందరికి ఇళ్లు కట్టిస్తామని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ ట్యాక్సీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక్కడ ఏ ఎమ్మెల్యేను గెలిపిస్తే ఆ పార్టీనే రాష్ట్రంలో వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వప్రజలకు తిప్పలు తప్పవని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 200 రూపాలయు పెన్షన్ ఇస్తే బిఆర్‌ఎస్ ఎన్నికల తర్వాత 5000 వేలకు పెంచుతుందన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డిని గెలిపిస్తే నల్గొండ మరింత అభివృద్ధి చెందుతుందని జరిగే అభివృద్ధిని జార విడుచుకోవొద్దన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివృద్ధి కాటిలో కలుస్తుందని 3 గంటల విద్యుతే దిక్కౌతుందన్నారు. నల్లగొండ ప్రజలకు మాట ఇస్తున్న ఇంకా నల్లగొండ నా దత్తతలోనే ఉన్నదని భూపాల్ రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రెండవసారి నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తానన్నారు.

# శరవేగంగా సూర్యాపేట నియోజకవర్గం మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః శరవేగంగా సూర్యాపేట నియోజకవర్గం మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వం అభివృద్ధి జరుగుతుందని పాస్టర్ టి.కిరణ్ బాబు ఇమ్మనియల్ ప్రార్ధన మందిరం నందు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆత్మ కూర్ (యస్) అస్లా తండాలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూర్ యస్ మండలంలో పాతవి 19 గ్రామాలు, కొత్తవాటితో దాదాపు 30 గ్రామ పంచాయితీలకు గాను 20 గ్రామాలు తిరిగి ప్రచా రం చేయగా ఎవరిని పలకరించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుట కండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేటను ఎంతో అభివృద్ధి చేశారని ముక్త కంఠంతో చెప్పుచున్నారని, ప్రత్యేకంగా క్రైస్తవులను ప్రేమించి క్రైస్తవ భవనం నకు ఎకరం స్థలం ఇచ్చి 3 కోట్లతో నిర్మాణం నకు శంకుస్థాపన చేశారని, సమాధుల తోట ఏర్పాటు చేశారని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ప్రజలను రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మత సామరస్యాలను కాపాడుతున్నాడని అందుకు నిదర్శనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ లో చర్చ్ నీ కట్టటమే నిదర్శనం అనీ అన్నారు. క్రిస్మస్ పండుగకు పేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికీ క్రిస్మస్ ఫీస్ట్‌కు 2 లక్షటు, 1000 జతల బట్టలు రాష్ట్ర వ్యాప్తంగా పంపుతున్నారని, మన ప్రియతమ మంత్రి జగదీష్ రెడ్డి ప్రతి సంవత్సరం వెయ్యి కాక, అదనంగా 2 వేలు తెప్పించి ఇస్తున్నారని, అభివృద్ధికి కేరాఫ్ జగదీష్ రెడ్డి అనీ ప్రతి చర్చిలలో అధిక మెజారిటీ కొరకు ప్రార్ధనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అస్లా తండా సర్పంచ్ వంకుడోత్ కాణ్య నాయక్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీతోనే తండాలు అభివృద్ధి అయినాయని, మంత్రి జగదీష్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని రేపు సి.యం, కేసీఆర్ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ డేవిడ్‌రాజు, సూర్యపేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ.బొక్క ఏలీయా రాజు, పెన్‌పహాడ్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. డా.జాన్ ప్రకాష్, రెవ. డా. జలగం జేమ్స్ పాల్గొన్నారు.

# నువ్వా నేనా అన్నట్లుగా బిఎస్సీ, కాంగ్రెస్ అభ్యర్ధులు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న తేల్చుకుందాం అంటూ పలు సందర్భాలలో సవాలు విసురుతున్నారు. ఈనెల 30లో జరిగే ఎన్నికలలో ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదు అన్న భయంతోనే రాజకీయాల నుంచి తప్పించేందుకు సాగిస్తున్న కుట్రలే ఈ భౌతిక దాడుల అన్న అనుమానాలు సైతం పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. బలహీన వర్గాల అభ్యర్థిగా బరిలో దిగి ముందుకు సాగుతున్న జానయ్యతోపాటుగా కాంగ్రెస్ అభ్యర్థి మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నేను సైతం అంటూ దూసుకుపోతున్న పరిస్థితులు ఇంకొక వైపు కనిపిస్తున్నాయి. ఇరువురు అభ్యర్థులు ఒకరికొకరు పోటీపడిన తీరుగా సాగిస్తున్న ప్రచారాన్ని గమనిస్తున్న మరో రాజకీయ పార్టీ అయినా భాజపా కంటిమీద కులుకు లేకుండా పోయిన పరిస్థితితో ఏం చేయాలో అర్థం కాకుండా కొట్టుమిట్టాడుతున్నాయి. మొత్తానికి సూర్యాపేట నియోజకవర్గంలో రాజకీయ ప్రచారం రసవత్తరంగా సాగుతుండగా అదే కోణంలో దాడులు ప్రతిదాడులు ఎవరికి అనుకూలంగా మారుతాయో ఎవరికీ ప్రతికూలంగా మారినాయో వేచి చూడాల్సిందే.

# జన సంద్రంగా మారిన మిర్యాలగూడ

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో హామీలు అమలు చేయలేని పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేస్తుందని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 55 ఏళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఉచిత కరెంట్ ఇవ్వలేని వారు ఇప్పుడు ఏదో చేస్తానంటే నమ్మాలా అని ప్రశ్నించారు. ఇన్ని ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ రైతులకు రైతుబందు ఇవ్వాలని ఆలోచ వచ్చిందా అని ప్రశ్నించారు. నాడు చేయలేని పనులు నేడు చేస్తామంటే నమ్మాలా అన్నారు. మాయ మాటలు నమ్మి కాంగెసుకు ఓటేస్తే నష్టం జరగడం ఖాయమన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేస్తే బంగారు తెలంగాణ సాధించడం సాధ్యమన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, రైతుబంధు పెంపు, పెన్షనల పెంపు చేసి చూపించిన పార్టీ టిఆర్‌ఎస్ అని మరొకసారి మిర్యాలగూడలో టిఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కరరావును గెలిపిస్తే అన్ని సంక్షేమ కార్యక్రమాలతోపాటు మిర్యాలగూడ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారున ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, అన్న భీమోజు నాగార్జున చారి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయడంతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

## న్యాయ వ్యవస్థపై గౌరవం పెరిగింది

## టిడిపి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి మండవ వెంకటేశ్వర్లు





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ రావడం పట్ల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారిపై టపాసులు కాల్చి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైలు చేసి ఇబ్బందులు గురి చేసిన విషయాన్ని యావత్ ప్రపంచం చూసిందని, చంద్రబాబు నాయుడికి బెయిల్ మంజూరు చేయటం పట్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం, గౌరవం పెరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం అని చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేయించి ప్రజల ధృష్టిలో జగన్ దోషిగా నిలబడ్డాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొమ్మగాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు కస్తాల కనకరత్నం, తమ్మిశెట్టి రాములు, ఆల్లకోటి రాములు, పెండేం అంజయ్య పాల్గొన్నారు.

# అన్నదానం అభినందనీయం

## పట్టణ సీఐ రాము

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అన్నదానం అభినందనీయమని పట్టణ సీఐ రాము అన్నారు. గాలి రమేష్ నాయుడు అన్నదానం సన్నిదానంలో నిర్వహించిన అన్నదానంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గడ్డం సూర్యారెడ్డి, రంగా, గురుస్వామి పాల్గొన్నారు.

# సాకలి శేరిపల్లి కాంగ్రెస్ పార్టీకి షాక్

## బంగారు తెలంగాణ బీఆర్ఎస్‌కే సాధ్యం

## కంకణాల వెంకటరెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బంగారు తెలంగాణ బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. చింతపల్లి మండలం సాకలి శేరిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మల్లేష్, సిద్దగోని సైదులు, పఠాన్ హమ్మద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మాచర్ల శ్రీశైలం, ఆకుల శ్రీను, ఉడుతల శ్రీను, కేశగోని రవి, సైదులు, మల్లేష్ తదితరులున్నారు.

# టిడిపి నాయకులు సంబరాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాజకీయంగా ఎదురుకోలేక టీడీపీ అది నేత నారా చంద్రబాబు బాబు పై కుట్ర చేసి అక్రమ కేసులో ఇరుకించ్చారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. విజనారి లీడర్ నీతి నిజాయితీకి మరు పేరు మాజీ సీఎం నారా చంద్రబాబు బాబు నాయుడు అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అక్రమ కేసులో ఏపీ హైకోర్టు లో రెగ్యులర్ బెయిల్ ఇవ్వడంతో చౌరస్తాలో టపాసులు కాల్చినారు. ఈ సందర్భంగా ఐలయ్యయాదవ్ మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ ఏలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా కేసు పెట్టి 53రోజులు జైల్లో పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్ చేస్తే దేశ విదేశాల లో ఆందోళన చేసి ప్రపంచం మద్దతు నిలిచిందాన్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న క్యాష్ పిటిషన్ బాబుకు అనుకుల తీర్పు వస్తుందని అక్రమ కేసులన్నీ కొట్టివేస్తారని కడిగిన ముత్యం వలే బయట నిలబడుతాడని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కన అప్పారావు ఏర్పుల సుదర్శన్, నెట్టు శ్రీకాంత్, టీడీపి మండల నాయకులు పొడపంగి సైదులు.మొగుదాల లక్ష్మినారాయణ.సింగం గిరిధర్, పందుల రాములు, అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్ రెడ్డి, ఇటికాలపాటి ఆరోగ్యం, పందుల నరసింహ, కందకట్ల మురళి. బొడ్డు సత్తయ్య. మొగుదాల యాదయ్య, ఏర్పుల సురేష్, ఏర్పుల దశరత.అడవయ్య రంజిత్.వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

***చింతపల్లి :*** సోమవారం హైకోర్టు తీర్పు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు నారా చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా టపాసులు పేల్చి మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ చింతపల్లి మండల్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల రమేష్, దోటి సంతోష్, ఏదుల సాలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రెడ్డిగోని పెద్దయ్య, సత్తయ్య, రావిరాల శ్రీనివాస్, ధోటి యాదయ్య, ధోటి రాములు, సూరు ముత్యాలు, డ్రైవర్ జంగయ్య, బాధపెల్లి నిరంజన్, ఏదుల బాలయ్య, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# Format C-1

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **NALAMADA UTTAM KUMAR REDDY H. N0. 3-199, Nayanagar, Kodad town & Mandal, Suryapet District.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TSLA 2023**

Name of the Constituency : **89 - HUZURNAGAR**

**I, NALAMADA UTTAM KUMAR REDDY,** a candidate for the above mentioned election; declare for Public Information the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| Sl. No | Name of the Court | Case No. and dated | Status of Case (s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not aware | C. C No.8710/2023 Saifabad P S 19-01-2021 | Pending trial | Ss. 143, 147, 341, 290 R/w 149 IPC. Accused of forming unlawful assembly along with 15 other congress leaders and followers with common intention, rioting, causing obstruction, nuisance and taking rally without permission. |
| 2 | Not aware | C. C No.647/2022 Huzurnagar PS 19-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 I P C Accused of blocking the road on 19-10-2019 by taking big road show thereby obstructing the independent candidates' campaigning. |
| 3 | Not aware | C. C No.648/2022 Huzuranagar. 20-10-2019 | Pending trial | S.188 IPC & 126 RP Act Accused of conducting press meet at his residence in Huzurnagar on 20-10-2019 as TPCC president & M.P thereby violated MCC rules. |
| 4 | Not aware | C. C No.659/2022 Palakeedu PS 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss.188, 341 R/w 149 IPC Accused of conducting road show along with Revanth Reddy and others on 18-10-2019 at Janpahad Village thereby causing obstruction to free flow of public traffic for nearly 51 minutes violating the election model code of conduct |
| 5 | Not aware | C. C No.654/ 2022 Mattampally P S 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 IPC. Accused of organizing road show on 18-10-2019 at 21-00 hrs. along with Revanth Reddy at Mattampally Village as part of the campaigning for INC candidate Smt. Padmavathi Reddy by blocking the road thereby violated the election code rules. |
| 6 | Not aware | C. C No.662/2022 Garidepally P S 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 188, 341 IPC, Accused of conducting meeting on 18-10-2019 at 18-00 hrs. in Garidepally Village causing public inconvenience and violated election code. |
| 7 | Not aware | C. C No.663/22 Garidepally P S 19-10-2019 | For appearance of accused Pending Trial | S.188 IPC. Accused of conducting meeting at Ponugodu Village on 19-10-2019 at 11-00 hrs.along with Revanth Reddy causing public inconvenience and violated the election code. |
| 8 | Not aware | C. C No.670/2022 Nereducherla PS 06-10-2019 | For appearance of accused Pending Trial | S. 188 IPC & S. 30 of Police Act. Accused of conducting election campaign 06-10-2019 at 21-30 hrs for Smt. N. Padmavathi, INC candidate inside the Church at Dirisinicherla with party badges. |
| 9 | Not aware | C. C No.668/2022. Nereducherla PS 18-10-2019 | For appearance of accused Pending Trial | S. 188 IPC & S. 30 of Police Act. Accused of organizing road show on 18-10-2019 at 16-30 hrs. at Nereducherla with huge convoy along with Revanth Reddy thereby causing inconvenience to the general public public transportation. |
| 10 | Not aware | C.C No. 1890/2021 Chinthalapalem PS 24-11-2018 | Pending Trial | Ss. 88 IPC & 30 of Police Act. Accused of conducting road show and canvassing beyond the cut off time of 22.00 hrs, at Mattapalli thereby violated the Election code. |
| 11 | Not aware | C.C No.310/2019 Chinthalapalem PS 02-12-2018 | Pending trial | Ss. 188 IPC & 30 of Police Act. Accused of allowing the party workers and public to firecrackers while taking rally at 21-30 for canvassing at Dondapadu village thereby violating Election Code. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |


Sd/- **NALAMADA UTTAM KUMAR REDDY,**
89 - Huzurnagar

# దరిద్రానికి నేస్తం హస్తం

## తిరుపతికి దీటుగా యాదాద్రి

## పురపాలక శాఖ మంత్రి కేటీఆర్







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రోడ్ షో సక్సెస్‌తో గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిన అభిమానంతో గులాబీ సైన్యం ప్రవాహంలా.. తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో యాదగిరిగుట్టలో.. బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు సోమవారం నిర్వహించిన రోడ్ షో ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నాడు ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్న సమస్యలను కేటీఆర్ కు వివరించింది. ఆటోలను కొండపైకి ఎక్కే విదంగా చూడాలని కోరారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలు గొంగిడి సునీత చెప్పారు. కేటీఆర్ మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన బీఆర్‌ఎస్ పార్టీలో అత్యదిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఏస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్టలో ఈరోజు తరలి వచ్చిన జనాన్ని చూస్తే ఆలేరులో గొంగిడి సునీతా గెలిచినట్లుగా అనిపిస్తుంది. 2014 సంలో.. యాదగిరిగుట్ట ఎలా ఉంది. ఇప్పుడు ఎలా ఉంది.. యాదాద్రి ఆలయ పునర్ నిర్మాణం అద్భుతంగా నిర్మాణం చేపట్టారు. కేసీఆర్ ప్రపంచం గర్వించదగ్గే విదంగా తెలంగాణ ప్రభుత్వం హయాంలో యాదాద్రి ఆలయం నిర్మాణం రూపుదిద్దుకుంది. డిసెంబర్ 3వ తేది తరువాత యాదగిరిగుట్ట కొండ పైకి ఆటోలు నడిచేవిధముగా చర్యలు చేపడుతామని ఆటో కార్మికులు హామీఇచ్చారు. తెలంగాణ రాష్టము ఏర్పడ్డాక రైతులకు వ్యవసాయ బావుల వద్దకరెంట్ కష్టాలు తీరినవి.. కాంగ్రెస్ నాయకులు రైతన్నలకు 3గంటల కరెంట్ చాలు అంటున్నారు. వాళ్లకు ఎద్దు తెలువదు వ్యవసాయము తెలువదు. తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఉండాలంటే తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలి. గతంలో కాంగ్రెస్ రైతుబంధు, రైతు భీమా ఇవ్వలేదు, దళిత బంధు ఇవ్వలేదు. కాంగ్రెస్ వాళ్లకు ఒక్కఛాన్స్ అవకాశం ఎందుకు ఇవ్వాలి.. యాదాద్రిలో బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాము రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, అందించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నాడు...సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతీ కుటుంభ మహిళకు 3000 రూపాయలు అందిస్తాం అలాగే ఒంటరి మహిళకు, బీడీ కార్మికులకు, వితంతువులకు 2000 రూపాయల పింఛన్ అందిస్తున్నాము. రేపు అధికారంలోకి రాగానే 4వేల పెంక్షన్ అందిస్తాము తెల్లరేషన్ కార్డు గల కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తాం రైతుబీమా తరహాలో ప్రతి ఇంటికి ప్రమాద భీమా సౌకర్యం ఏర్పాటు చేయనున్న సీఎం కేసీఆర్ అంతేకాకుండా ప్రతి ఊర్లో ఒక మహిళా సమాఖ్య భవనం ఏర్పాటు చేస్తామన్నారు.. కావునా ఆలేరులో బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేసి గొంగిడి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రోడ్ షోలో కార్యక్రమానికి వచ్చిన ప్రజలను కోరాడు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి చైర్మన్ బొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుధా దేవేందర్ గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో తల్లీకూతుళ్లు

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## గెలుపు కోసం విస్తృత ప్రచారం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనయిర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి, కూతురు శ్రీనిధితో పాటు పలువురు కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు నల్గొండ పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి ప్రచారం చేపడుతున్నారు. సోమవారం పట్టణంలోని 6, 32వ వార్డు శాంతినగర్, పూజిత అపార్ట్మెంట్‌లలో కోమటిరెడ్డి సతీమణి సబిత వెంకట్ రెడ్డి ప్రచారం నిర్వహించగా, 32, 33వ వార్డు ఎస్‌ఎల్‌ఎన్‌స్వామి, వీటీ కాలనీలో కూతురు శ్రీనిధి ఇంటింటి ప్రచారం చేపట్టి ఓట్లు అభ్యర్థించారు. 6 గ్యారెంటీ స్కీం కరపత్రాలను అందజేస్తూ ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సబిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హాయంలో నల్గొండ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, కాలనీల రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల కోసం, రైతులు, యువకులు, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తన మేనిఫెస్టోలో చేర్చిందని అన్నారు. నల్గొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రజలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్నాటి కరుణాకర్ రెడ్డి, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, ఎగ్గడి సుజాత, జ్యోతి, బొడ్డుపల్లి జానకమ్మ, ప్రీతి ప్రశాంతి, వంగాల సుమతి, జూలకంటి స్వాతి సైదిరెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, కత్తుల వెంకన్న, చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్ రెడ్డి, శ్రీనివాస్, మారుతి శ్రీనివాస్ రెడ్డి, కంకణాల లింగారెడ్డి, సురేందర్ రెడ్డి, బి.రామ్‌రెడ్డి, రామలింగారెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం

# జంగిలి నాగరాజు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ నాయకులు జంగలి నాగరాజు విస్తృత ప్రచారం చేశారు. సోమవారం మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ,ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఓటర్లను కలుస్తూ వివరించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమ టిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెయ్యి గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం ఎన్నికల ప్రచారం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ సిపియం అభ్యర్థి బొజ్జ చిన వెంకులు కు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ, మండలంలోని కక్కిరేణీ గ్రామంలో పోటో, గుర్తును పెట్టుకుని ఎర్రజండాలతో గ్రామంలో వీదివిధిన తిరుగుతూ వినూత్న ప్రచారం నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు



వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ, నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి బోజ్జ చిన వేంకులుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, నరసింహ పాల్గొన్నారు.

# తెలంగాణలో నియంత పాలన

# ప్రారదోలాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

## మునుగోడు కాంగ్రెస్

## అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నియంత పాలనను ప్రారదోలాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తమ మిత్రపక్షమైన సిపిఐ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉప ఎన్నికలో కెసిఆర్ ప్రభుత్వం పై కనివిని ఎరుగని యుద్ధం చేశానని, కెసిఆర్ తన కౌరవ సైన్యంతో దిగినా కూడా మునుగోడు ప్రజలు నాకు నైతిక విజయాన్ని అందించారని అన్నారు. మునుగోడు ప్రజల కోసం నేను ఎంత త్యాగం చేయడానికి అయినా సిద్ధమేనని అన్నారు. బై ఎలక్షన్ లో నా రాజీనామా తోనే మునుగోడు అభివృద్ధి చెందిందని, అది మునుగోడు ప్రజలకు తెలుసన్నారు . తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనను గద్దె తించడానికి బిజెపి పార్టీలో చేరానని, కానీ బిజెపి, బీఆర్‌ఎస్ ఒక్కటయ్యాయని తెలిశాక దాంట్లో ఉండలేకపోయానన్నారు. ఏ పార్టీలో ఉన్నా కూడా కేసీఆర్ ప్రభుత్వాన్ని దించడమే నా ఏకైక కర్తవ్యం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన బ్రతుకులు బాగుపడతాయనే మరలా సొంతగూటికి వచ్చానన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం,2000/- రూపాయలు ఉన్న ఆసరా పింఛను 4000/-వేలక రూపాయలకు పెంపు, పేదల గృహాలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితం, రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ,ఇండ్లు లేని పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఐదు లక్షలతో ఇంటి నిర్మాణాలను అధికారంలోకి రాగానే అందివ్వనున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ నీతివంతమైన పాలన అందిస్తుందని, మునుగోడు లో కాంగ్రెస్ విజయం సాధించడంతోపాటు, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్, నాయకులు పబ్బు రాజు గౌడ్, అర్థ వెంకటరెడ్డి, చిట్టంపల్లి శ్రీనివాసరావు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 25,97,634.

యాదగిరిగుట్ట దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం కొరకు సెంట్రల్



బ్యాంకు ఆఫ్ ఇండియా యాదగిరిగుట్ట బ్రాంచ్ వారు రెండు బ్యాటరీ వెహికల్స్ విరాళంగా దేవస్థానానికి అందజేశారు. ఈ బ్యాటరీ వెహికల్స్ కు పూజ నిర్వహించి పూజలో పాల్గొన్న ఆలయ ఈవో ఎన్ గీతారెడ్డి, అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రఘు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.

# సోమవారం గ్రామ పంచాయితీ తాత్కాలిక బిల్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామపంచాయితీలో కామాటీగా పనిచేస్తున్న ఒక వ్యక్తిని తాత్కాలిక బిల్ కలెక్టర్‌గా నియమించారని అది మొదలుకొని అతను ఒక రాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నందున అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్థానిక తహసిల్దారుకు, ఆర్డీవోకు బహిరంగ విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో పాత్రికేయుల తో మాట్లాడుతూ.. గ్రామపంచాయితీలో మామాటిగా పని చేస్తున్న ఒక వ్యక్తిని తాత్కాలికంగా బిల్ కలెక్టర్‌గా నియమిస్తే, అతను తన తామతుకు మించి ప్రవర్తిస్తున్నారని, గ్రామంలో అనేక ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పెన్షన్ బందు అవుతాయని ఆసరా పెన్షన్ దారులను బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ కు ఓటేస్తే దళిత బంధు రాదని, కాంగ్రెస్కు ఓటేస్తే రైతుబంధు రాదని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, తక్షణమే అతనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, కొత్తగా వచ్చి బిల్ కలెక్టర్ కు, రికార్డ్స్ కూడా అందించకుండా అనేక తిప్పలు పెట్టాడని అలాంటి వారిని ప్రజలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కూడా వ్యతిరేకించాలని, అతడికి ఇచ్చిన బధ్యతలను సమర్ధవంగంగా నిర్వహించలే తప్ప రాజకీయ వ్యవహారాలలో వేలు పెట్టరాదని, నేరేడుచర్ల మండలం నుంచి కాకుండా హుజూర్‌నగర్ ప్రాంతం నుంచి ఒకరిని ఎంక్వయిరీ కి పంపించి చిత్తశుద్ధితో విచారణ జరిపించి అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అతడు గ్రామపంచాయితీలో ఏ విధులు నిర్వహించేవాడో తిరిగి అదే విధులకు అతడిని అప్పగించాలని ఎన్నికల అధికారులను కోరారు. ఆయనతోపాటు నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదరిశ యల్లబోయిన సంహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,చిలక రాజు, శ్రీను, ఏఐటియూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గాలి వీస్తున్నది

## నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు

## – భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : కర్ణాటకలో కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేస్తుండడంతో, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన అక్కడ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారనా భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండల పరిదిలోని వడాయి గూడెం గ్రామ ఉప సర్పంచ్ నీల పోశెట్టి, వార్డు సభ్యులు బబ్బూరి సాగర్ గౌడ్, కోట పోచయ్య,కో–అప్షన్ సభ్యులు కోట స్వామి దాస్ బీఆర్ఎస్ నాయకులు రాసాల రాజు సోమవారం కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా కుంభం మాటలాడుతు రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని,తనకు ఈ ఒక్క అవకాశం ఇవ్వడి అని ఓటర్ల దేవులను వేడుకున్నారు.గెలిపించడం అబివృద్ధి చేసి చూపిస్తాను అని అన్నారు.ఈ "ఆరు గ్యారంటి"పధకాలతో పేదల బ్రతుకులలో వెలుగులు నిండుతాయని అన్నారు. ఈ క్యాక్రమములో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మార్పు కావాలి...

# కాంగ్రెస్ రావాలి సామేలును గెలిపిస్తాం

## మద్ది నాగలక్ష్మి కృష్ణమూర్తి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు విజయాన్ని ఆకాంక్షిస్తూ బండ రామారం గ్రామ ఎంపీటీసీ మద్ది నాగలక్ష్మి కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో గ్రామంలో గడపగడపకి ఇంటింటి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను ప్రజలకు వివరిస్తూ మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయలతో, నెలవారి పెన్షన్ వృద్ధులకు వితంతువులకు అందరికీ 4000 రూపాయలు, రైతు రుణమాఫీ కింద రెండు లక్షల రూపాయలు, రైతు భరోసా లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామ్యూల్ చేతి గుర్తు మీద నవంబర్ 30 ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారుఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పొడేటి యాదగిరి, గడ్డం శివ కోరు కొప్పుల నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, కొల్లూరి నర్సయ్య, ఆకార విద్యాసాగర్, ఆకారపు చంద్రశేఖర్, రాములు, సోమయ్య పాల్గొన్నారు.

# ప్రచారం నిర్వహించిన బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్

కోదాడ, మేజర్‌న్యూస్ : బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్ సోమవారం లక్ష్మీపురంతో పాటు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. చెరుకు రైతు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.అనంతరం 50 మంది పార్టీ కార్యకర్తలతో కలిసి విజయవాడ మంగళగిరిలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలి వెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వికలాంగుల సమావేశం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వికలాంగుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంనకు రాష్ట్ర వికలాంగుల అధ్యక్షులు ముత్తినేని వీరయ్య, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ పాల్గోని మాటలాడుతు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, డిసెంబర్–9న వికలాంగులకు రూ॥600వేల ఫించన్ ఇవ్వడం జరుగుతుందని, అందుకు భువనగిరి నియోజక వర్గంలోని వికలాంగులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందుకు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై పూర్తి విశ్వసంతో పాలాభిషేకం చేసినట్టు తెల్పారు.అదేవిదంగా తమకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించాలని, తమ సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరించాలని కోరారు. గత 9 సంవత్సరాల నుండి తము చేస్తున్న పోరాటాలకు, తమపై బీఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను మాఫీ చేయాలని కోరారు.తాము కూడ గడప గడపకు పోయి కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతామని తెల్పారు. భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, పిట్టల బాలరాజు, రవీందర్, వల్లాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలి

## చౌటుప్పల్ మున్సిపాలిటీ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల లచ్చయ్య గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగుడులో గీతా కార్మికుల సమస్యలు తీరాలంటే సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని, చౌటుప్పల్ మున్సిపాలిటీ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల లచ్చయ్య గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలో మునుగోడు సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి, విజయాన్ని కాంక్షిస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో, మున్సిపాలిటీ అధ్యక్షులు బత్తుల లచ్చయ్య గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణ క్షణం భయం భయం. బతుకే ప్రమాదకరంగా. వెళ్లిన కార్మికుడు క్షేమంగా తిరిగొస్తాడో రాడో అన్న ఉత్కంఠతో గీతా కార్మికుల కుటుంబాలు బిక్కుబిక్కుమని బతుకుతాయన్నారు. నిజాం సుదీర్ఘ పాలన నాటినుంచీ ఇప్పటికీ వేదనాభరిత జీవితాలను అనుభవిస్తున్న గీత కార్మికుల అభ్యున్నతిపై ఆనాటి నుండి నేటి పాలకులు సైతం నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. గీత కార్మికుల సమస్యలపై వారి హక్కుల సాధనకై నిరంతరం ఆందోళన చేస్తూ, సమగ్ర చట్టం చేయాలని, నీరా ప్రాజెక్టు చేపట్టాలని, కల్లగీత ఆర్థిక కార్పొరేషన్ను పునరుద్ధరించి పెడరేషన్ గా మార్చాలని తదితర సమస్యలపై నిత్యం పోరాటం చేసింది సిపిఎం పార్టీ మాత్రమే ఆని అన్నారు. గీసేవానికి తాటిచెట్టు కావాలని, అలుపెరగని ఉద్యమాలు నిర్వహించింది ఆనాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలో కామ్రేడ్ కందాల రంగారెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీని మునుగోడు ప్రజలు ఆదరించాలని అన్నారు. అందరివాడిగా మనకోసం పనిచేసే సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని మునుగోడు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు దండ అరుణ్ కుమార్, పుష్కాగుల రమేష్ గౌడ్, లోకమోని మల్లేష్, ముప్పిడి పాండు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- 570 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- గ్రామ గ్రామాన ప్రభాకర్ రెడ్డికి బోనాలు కొలహాటాలతో స్వాగతం పలికిన మహిళలు బిఆర్ఎస్ శ్రేణులు
- చేసేదే చెబుతాం చెప్పిందే చేస్తాం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ





మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి అని మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని 13 గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ ప్రసంగించారు. సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు అండగా ఉంటున్న ప్రజల ప్రభుత్వం అయిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలందరూ గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ ,రైతుబంధు వంటి పథకాలను అమలు చేస్తూ సబ్బండ వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉన్నది అంటే అది కేవలం తెలంగాణలో మాత్రమే అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నన్ను పంపితే మిరు దీవించిరాన్నరు. అందుకు నేను 24 గంటలు మీకోసం పనిచేశానని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో 570 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నమని అన్నారు.మళ్ళీ కూడా సీఎం కెసిఆర్ ఆశీర్వదించి పంపిన నన్ను మునుగోడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఇది ఒక్కసారి ఆశీర్వదించండి అని ఓటర్లను కోరారు. మీరూ ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ అధిక మొత్తంలో నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయించి గ్రామాల్లో మిగిలిన సిసి రోడ్లు వేయిస్తానని అన్నారు. ప్రజలందరూ గ్రహించి కారు గుర్తుకు ఓటు వేసి నన్నుని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ళ సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ బండారు వెంకన్న, కోతులారం జాజుల పారిజాత సత్యనారాయణ జమస్తాన్‌పెల్లి గ్రామ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, దుబ్బ కాల్వ సర్పంచ్ సాదు బిక్షం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పగిళ్ళ శ్రీరాములు, డోకూరి వేణుగోపాల్ రెడ్డి, బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు, సింగం సైదులు, గుర్రం అంజయ్య, గుర్రం యాదయ్య,దుబ్బ రాజశేఖర్, పోలే రాజు, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.



## రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కోమటిరెడ్డి లక్ష్మి




మర్రిగూడ, మేజర్ న్యూస్ : మునుగోడు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోమటిరెడ్డి లక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆమె మండలంలో తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, మర్రిగూడ, పర్యటించి అజిలాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య ఆధ్వర్యంలో వారు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో కోలాటాల, బతుకమ్మలతో సర్పం చ్ అనసూయ అంజయ్య కోమటిరెడ్డి లక్ష్మికి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని నేడు ఇల్లు లేని నిరుపేదలు గ్రామాల్లో ఉన్నారని ఆమె వివరించారు. అమలు కాని బోగస్ పథకాలను ప్రవేశపెట్టి కెసిఆర్ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. మునుగోడు అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి పదవిని త్యాగం చేసినట్లు కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు. ఆపద ఉందంటే వెంబటే చెల్లించే గుణం ఆయనదని అన్నారు. మునుగోడు మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె సందర్భం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాందాస్ శ్రీనివాస్, తిరుగండపల్లి సర్పంచ్ అయితపాక జంగయ్య, తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్, మర్రిగూడ లో సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ఈద రాములు, మెండు దీపికా రెడ్డి, దండేటికార్ నరేష్, సత్తిరెడ్డి, వెంకట చారి, మల్కాజి, విష్ణువర్ధన్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటయ్య, దేవేందర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు.


## Format C-1

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **NALAMADA PADMAVATHI REDDY, H.N0. 3-199, Nayanagar, Kodad town & Mandal, Suryapet District.**
Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of the Election : **GENERAL ELECTION FOR TELANGANA LEGISLATIVE ASSEMBLY 2023.**
Name of the Constituency : **90 - KODAD**

**I, NALAMADA PADMAVATHI REDDY,** a candidate for the above mentioned election; declare for Public Information the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| Sl. No | Name of the Court | Case No. and dated | Status of Case (s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not aware | C.C. No. 646/2022 Huzurnagar PS 15-10-2019 | For appearance of accused pending trial | Ss. 341, 188 r/w 34 I P C & Section 30 of Police Act. Accused of conducting road show without obtaining permission thereby violated election rules and caused traffic jam. |
| 2 | Not aware | C.C. No. 653/2022 Mattampally PS 09-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 I P C Accused of joining some public into the party in a religious place violating election code. |
| 3 | Not aware | C.C. No. 670/2022 Nereducherla PS 06-10-2019 | Pending trial | S. 188 I P C & 30 of Police Act. Accused of conducting election campaign in religious place church at Dirisinicherla violating election rules. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd/- **NALAMADA PADMAVATHI REDDY**
90 - KODAD

# చండూరు మండల నూతన ఎమ్మార్పీస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక

## అధ్యక్షులు : ఇరిగి దుర్గాప్రసాద్ మాదిగ



చండూరు, మేజర్‌న్యూస్ : చండూరు ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులుగా ఇరిగి దుర్గా ప్రసాద్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నాకు ఎంతో నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, పదవి బాధ్యతలు చేపడతానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆకాఏసు మాదిగ పట్టణ అధ్యక్షులు ఇరిగి చరణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గంటకంపు అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు 1)నారపాక శేఖర్ మాదిగ, 2) కురుపాటి వేలాద్రి మాదిగ, కార్యదర్శులు నారపాక సాయికుమార్ మాదిగ, కార్యక్ర మంలో ఎమ్మారీఎస్ మునుగోడు నియోజకవర్గం నాయకులు భూషపాక శంకర్ మాదిగ, నారపాక నగేష్ లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కూసుకుంట్ల భార్య, కూతురు, కోడలు

సంస్థాన్ నారాయణపురం (మేజర్‌న్యూస్) నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ సోమవారం ఆయన భార్య కూసుకుంట్ల అరుణ, కూతరు రమ్య, కోడలు స్రవంతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అన్ని వార్డులతో విస్తృతంగా పర్యంటిచారు. సిసిరోడ్డు, డ్రైనేజీలు, ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తకు ఓటేసి గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి విరమళ్ళ భానుమతి వెంకటేష్ గౌడ్, పీఏసిఎస్ చైర్మాణ్ జక్కిడి జంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు లారీ భిక్షం, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాడి హేయమైన చర్య

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : సూర్యాపేట బిఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్యపై కత్తిపోట్లతో దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ జెడ్‌పీటీసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ రాష్ట్ర, రాష్ట్ర కేవైసీ మహిళా అధ్యక్షురాలు జిన్ని వెన్నెల, యాదవ విద్యావంతుల మండల అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ అభ్యర్థులను బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొల్లకురుమలు వేరని కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. బీర్ల ఐలయ్య గెలుపుకు గొల్ల,కురుమలు ఒక్క తాటిపైనే పనిచేస్తామన్నారు. ఈ నెల 22న బీఆర్ఎస్ నిర్వహించే యాదవ సమ్మేళనానికి యాదవులు ఎవరు పాల్గొనొద్దని అన్నారు. కొంతమంది యాదవులు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మోచేతి నీళ్ళు తాగుతున్నారని అలాంటివారిని సంఘంనుంచి బహిష్కరించవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఐలయ్యయాదవ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, గుంటి నర్సింహ యాదవ్,మాజీ సర్పంచ్ చీర్ల సత్యనారాయణ, కృష్ణయాదవ్,యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించిన సిపిఐ పార్టీ బలపరి చిన భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీద ఆవిష్కరణ మండలంలోని వేములకొండ గ్రామంలో ప్రచారంలో భాగంగా అఖిల భారత యువజన సమాఖ్య కరపత్రం ఆవిష్కరించి అనంతరం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ సంపూర్ణమైన మద్దతు తెలియ జేస్తుందని అన్నారు, అదేవిధంగా రాష్ట్ర దేశ రాజకీయాలు ఏ విధంగా ఉన్నాయో బిజెపి బీఆర్ఎస్‌ని ఎందుకు ఓడించాలో ఈ కరపత్రంలో చాలా సారాంశం ఉందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్, ఏఐవైఎఫ్ నాయకులు సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, సలిగంజి కృష్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,ఎండి ఇమ్రాన్, సిపిఐ నాయకులు,ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, శ్యామల శోభన్ బాబు,తాల్క యాదగిరి, గాజుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్నారు




# ఆగం ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయండి

## చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించండి

## ప్రజా ఆశీర్వాద సభలో కెసీఆర్ ప్రసంగం

## భారీగా తరలివచ్చిన జనం.. నకిరేకల్ అంతా గులాభీమయం

## మళ్లీ పక్కా బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది




న కిరేకల్, మేజర్‌న్యూస్ః ఆగం ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేసి నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అదినేత, సీఎం కెసీఆర్ అన్నారు. సోమవారం నకి రేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిధిగా పాల్గోని మాట్లాడాడు. నల్లగోండ జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని ఎన్నికల వేళ ప్రజలు ఆగం ఆగం కాకుండా ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. 5 సంవత్సరాలు ఎవరు అదికారంలో ఉండాలనే ఆమూల్యమైన ఆయుదం ఓటు అన్నారు. ఓటు వేసే ముందు అభ్యర్థి చరిత్రతో పాటు పార్టీ చరిత్రను కూడా పరిశీలించాలని అన్నారు. మంచి అభ్యర్థికి ఓటు వేస్తే మంచి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టి తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఏర్పడిన పార్టీ అన్నారు. 15 పోరాటం చేసి అనేక మంది జైలుపాలు అయి సాధించుకున్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ కోసం కోట్లాడిందే కాంగ్రేస్‌తో అన్నారు. తెలంగాణ ర్రాష్ట్రం రాకముందు అభివృద్దికి, సంక్షేమా నికి ఆమడ దూరం ఉన్న తెలంగాణ నేడు అనేక సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టి అభివృద్దిలో ముందున్నామన్నారు. కంటి వెలుగు, మహిళలలకు ప్రసూతి విషయంలో నాణ్యమైన వైద్యవిధానం, కెసీఆర్ కిట్, ఆసరా పథకం ద్వారా 200 వందలు ఉన్నా ఫెంక్షన్ 2000 మల్లి అధికారంలోకి వస్తే 5000 వేలు చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో నీటి పన్నును రద్దుచేశా మన్నారు. రైతులకోసం 24 గంటల ఉచిత విధ్యుత్, రైతు బందు, రైతు బీమా ఇస్తు రైతులు పండించిన దాన్యం గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కోంటుంద న్నారు. మళ్లి అధికారంలోకి వస్తే రైతు బందు ఎకరానికి 16వేలు అందిస్తామన్నారు. పాగునీటి ప్రాజెక్టులు 70శాతం పూర్తి అయ్యాయని రానున్న 5 లేదా 6 నెలలో పూర్తి చేస్తామన్నారు. కాంగ్రేస్ అదికారంలోకి వస్తే ధరణి తీస్తేస్తా అంటున్నారని, ధరణి తీసేస్తే రైతులు గోస పడతారన్నారు. కాంగ్రేస్ వ స్తే 3గంటలే కరెంట్ ఇస్తామంటున్నారని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందంటున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అంతా కరువు కాటకాలు, అన్నం కూడా దొరకక ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. ఆమె కాలంలోనే ఎమర్జెంసీ విదించడం వల్ల దోపిడిలు దోంగతనాలు ఎక్కువైయ్యాయన్నారు. చిరుమర్తి లింగయ్య నిత్యం ప్రజలలో ఉండే మంచి మనిషి అన్నారు. ఎప్పుడు నా వద్దకు వచ్చినా తన స్వత పనులు కాకుండా ప్రజా సమస్యల గురించే చర్చించేవాడని తెలిపారు. సంక్షేమ పథకాలన్ని ఇలానే కోనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నల్లగోండా మున్సిపల్ చైర్మన్ బండా నరేంధ ర్‌రెడ్డి, కార్పేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, తెలం గాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సీ పూల రవీంధర్, గ్రందాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవీంధర్, ప్రసన్న రాజ్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.


## Format C-1

**Declaration about criminal cases**

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors Vs Union of India &Anr].

Name and Address of Candidate: **GUNTOJU VENKATA CHARY**
H.NO:6-1-208, VIDYANAGAR COLONY
BESIDE VIDYA VIHOR APARTMENT
NALGONDA, NALGONDA DISTRICT.

Name of the Political Party : **INDEPENDENT CANDIDATE**

Name of the election : (GENERAL ELECTIONS) MEMBER OF LEGISLATIVE ASSEMBLY-2023

Name of the Constituency : 92 - NALGONDA TELANGANA STATE

I **GUNTOJU VENKATA CHARY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal Cases antecedents:

| | Pending Criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No | Name of court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1 | 23/2016 SHO, Nalgonda II town | 1) JFCM (Excise & Probh), Nalgonda 2) CC No. 258/2019 JFCM, Nalgonda. | 1) 346, 427 R/W 34 IPC 2) 138, 142 NI Act, 420 IPC | Not Applicable | Not Applicable |

In the case of election to Council of States or Election to Legislatives Council by MLAs, mention the election concerned in place of name of constituency.

# పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

## పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గె లిపించి అసెంబ్లీకి పంపాలని పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పైళ్ల గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త భువనగిరి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భువనగిరి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక విధాలుగా సహాయం చేశాడని పేదలకు పెద్దన్నగా నిలిచాడని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే మరెన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తారని తెలిపారు. ఎన్నికల ముందు ఇవ్వని హామీలు కాకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రికార్డుకెక్కిందని తెలిపారు. 50 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేసిందో ప్రజలందనిరి తెలుసని మరోసారి కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదే నరేందర్ రెడ్డి,సర్పంచ్ బక్కన బాలమణిదేవదాస్,మాజీ సర్పంచ్ బెజ్జం శ్రీనివాస్,బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పిట్టల శ్యామలశ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు శివుడు,నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల టీడీపీ నాయకుల సంబరాలు





కోదాడ, మేజర్‌న్యూస్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల స్థానిక పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కేట్ కట్ చేసి పంచిపెట్టారు. టీడీపీ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యం, నారాయణ, నర్సయ్య, సరోజ శ్రీనివాసరావు, చాపల శ్రీను, పిట్టల శోభన్ బాబు, థామస్, సహదేవ, సత్యనారాయణ, రామ్మోహన్, బాబా, బాబు, సురేష్, రేవంత్ రెడ్డి, శ్రీవాత్సవ, రవి, హనుమంతరావు, హరి, సూరిబాబు పాల్గొన్నారు.

# అందరివాడిగ మీకోసం పనిచేస్తా

## గెలిపించి అసెంబ్లీకి పంపితే మునుగోడు గౌరవాన్ని కాపాడుతా

## మునుగోడు సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : డబ్బు ప్రలోభాలకు గురికాకుండా అందరి కోసం పనిచేసే నాయకులను గెలిపించాలని మునుగోడు సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని పలు వార్డులలో మును గోడు సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసే సిపిఎం పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను చట్టసభలకు పంపాలని కోరారు. మునుగోడు ప్రజలు ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సమస్యల పరి ష్కారం కోసం గొంతెత్తుతానన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి కలుషితం చేసిన భీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పవలసిన సమయం వచ్చిందన్నారు. పేద ప్రజల పక్షాన గళం ఎత్తడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. డబ్బుల సంచులతో వచ్చేవారికి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి వారికి కనబడనన్నారు, వారి సొంత లాభం కోసం మునుగోడు ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. మునుగోడు ప్రజలు ఓటు వేసి నన్ను గెలిపిస్తే అందరివాడిగా మీ వాడిగా మీకోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే మునుగోడు నియోజకవర్గ గౌరవాన్ని కాపాడుతానని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని గుర్తించేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆనగంటి వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు ఎండి పాషా, చౌటుప్ప ల్ మండల మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్, నాయకులు బత్తుల లక్ష్మయ్య, ఉష్కాగుల రమేష్ గౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్, ఆర్టిపి వెంకటేష్, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బాతరాజు దశరథ, యానాల రాజశేఖర్ రెడ్డి, బొజ్జ బాలయ్య, ఎర్ర ఉషయ్య, పర్నే ధర్మారెడ్డి, ఈదయ్య, ముప్పిడి సైదులు గౌడ్, గుణమోని కృష్ణ, రాములు, లోకమోని మల్లేష్, బొడ్డు రాజు గౌడ్, నరసింహ, తొర్పునూరి మల్లేష్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

## పైళ్ళ మన్విత రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పైళ్ళ శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి ప్రజలను కోరారు. సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో పైళ్ళ మన్విత రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, పట్టణ ఇంచార్జ్ తడక రమేష్, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, నాయకులు మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాల చంద్రం, నక్క రాజిరెడ్డి, సిద్ధగోని రాజ మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షులు కొండమడుగు రోషన్, మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, విజయ, యువజన విభాగం నాయకుల చింతకింది కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రం యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 24 గంటల కరెంటు కావాలా

## మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా

## కేటీఆర్

## రోడ్ షోకు తరలివచ్చిన జన సంద్రోహం

## సంక్షేమ పథకాలు కావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

## గులాబీమయమైన వలిగొండ పట్టణ కేంద్రం

వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కొరకై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు రోడ్ షోకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం రోడ్ షో కార్యక్రమాన్ని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు ఒక్కసారి అవకాశం ఇవ్వమనే అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అరకొర కరెంటు ఇచ్చి రైతులను నానా ఇబ్బందులకు గురి చేశారని రాత్రిపూట బావుల వద్దనే నిద్రించేవారని కేవలం 6 గంటలు మాత్రమే కరెంటు ఇచ్చేవారని ఈరోజు రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని రైతులకు సాగునీరు అందించింది బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రంలో వరి పంట పండించే జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లా అని ఆ వరి పంటకు మద్దతు ధర ఇచ్చి రైతులని ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆడబిడ్డలకు తాగునీరు అందించి ఇబ్బంది లేకుండా చేశామని అదే విధంగా 70 లక్షల మంది రైతులకు 73 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు కరోనా వల్ల రైతులకు రుణమాఫీ చేయడం ఆలస్యమైందని తెలిపారు. కరోనా వల్ల లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని డిసెంబర్ 3న తెలంగాణ ప్రభుత్వమే వస్తుందని వచ్చిన తర్వాత 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి కింద 3000 రూపాయలు అందజేస్తామని ఆసరా పింఛన్ కింద ఉన్న2000 రూపాయలను వృద్ధులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు 5000 రూపాయలు అందచేస్తామని తెలిపారు. బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాలుగు వందల గ్యాస్ సిలిండర్ ధరను 1200 పెంచి పిరమైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చమత్కరించారు పెంచిన ఎనిమిది వందల రూపాయలను ముఖ్యమంత్రి కేసీఆర్ భరించి 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందజేయడంతో పాటు భూమిలేని పేదలకు కౌలు రైతులకు ఐదు లక్షల రైతు బీమా అందచేస్తామని రైతుబంధును 10000 వేలనుండి 16 వేలు అందజేస్తామని అసైన్డ్ భూములు ఉన్న రైతులకు సంపూర్ణ భూ యజమానియ హక్కు కల్పిస్తామని సాగునీరు తాగునీరు ఉచిత కరెంటు రైతుబంధు రైతు బీమా దళిత బంధు కేసీఆర్ కిట్టు ఆరోగ్యలక్ష్మి లాంటి పథకాలు అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దరిద్రానికి నేస్తం హస్తం పార్టీ అని హస్తం పార్టీకి ఓటు వేస్తే బస్మాసురు హస్తం లాంటిదని విమర్శించారు మరోసారి వలిగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆయిల్ పెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుణ చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మార్కెట్ కమిటి చైర్మన్ పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ పల్సం రమేష్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య ఐటిపాముల రవీంద్ర మాజీ మత్స్య గిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పడమటి మమత నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, పబ్బు స్వామి, ఐటిపాముల ప్రభాకర్, జిల్లా యూత్ అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు పల్సం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మామిళ్ల కిరణ్, పట్టణ యూత్ అధ్యక్షులు మోతే సాంబ మాజీ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ పోలే పాక బిక్షపతి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

